RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -157 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 28 మార్చి 2025


# కాశీనాయన క్షేత్రాన్ని కూల్చేస్తే చర్యలేవి?

**హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు**

**పవన్‌కు హిందూ ధర్మంపై, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు లేదన్న జగన్**

**ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతల నేపథ్యంలో జగన్ ఎక్స్ వేదికగా పోస్టు**



అమరావతి,మార్చి 27 ఆంధ్ర ప్రగతి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మంపై, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు లేదన్నారు. కాశినాయన క్షేత్రాన్ని అధికారులు కూల్చేస్తుంటే డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఫైర్ అయ్యారు. ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతల నేపథ్యంలో ఈ మేరకు జగన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా?అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేత, వాటి తొలగింపుపై 2023 ఆగస్టు7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చినా, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా? అదే నెల ఆగస్టు 18, 2023న అప్పటి కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ గారికి ముఖ్యమంత్రి హోదాలో నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్రం ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని,మిగతాది 2లో...





# పుష్కరాలలోపే పోలవరం

**నిర్వాసితులతో చంద్రబాబు సమావేశం -ప్రాజెక్ట్ పనులపై ఏరియల్ సర్వే**

- నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం
- ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు
- కూటమి అధికారంలోకి వచ్చాక 829 కోట్లు జమ
- పోలవరం నిర్వసితులతో సిఎం చంద్రబాబు
- పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక

ఏలూరు,మార్చి 27 ఆంధ్ర ప్రగతి: ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

మిగతా 2లో

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు



- వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు
- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు
- అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు
- కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం

3లో

# అక్రమంగా ప్రవేశించే వారిని అడుగు పెట్టనివ్వం

- చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం
- దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
- ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ,మార్చి 27 ఆంధ్ర ప్రగతి: అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది.

మిగతా 2లో

# ఇంకెక్కడి వసుధైక కుటుంబం?

- కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన.
- వసుధైక కుటుంబం భావనను విస్మరిస్తున్నామని వ్యాఖ్య
- కుటుంబ కలహాలపై విచారణ సందర్భంగా వ్యాఖ్యలు
- ఒంటరి కుటుంబాల సంఖ్య పెరుగుతోందని ఆవేదన



న్యూఢిల్లీ,మార్చి 27 ఆంధ్ర ప్రగతి: భారతీయ కుటుంబ వ్యవస్థ క్షీణిస్తోందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వసుధైక కుటుంబం అనే భావనను విశ్వసించే మనం సొంత కుటుంబ సభ్యులతోనే కలిసి ఉండలేకపోతున్నామని కోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ ధోరణి ఒంటరి కుటుంబాలకు దారితీస్తోందని వ్యాఖ్యానించింది.మిగతాది 2లో...

# వందశాతం రుణమాఫీ నిరూపిస్తారా?

- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది
- బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్



హైదరాబాద్, మార్చి 27 ఆంధ్ర ప్రగతి: కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.మిగతాది 3లో...

# కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ

ఏపీలో 28 ఎంపీపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు

ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ్గకుండా 144 సెక్షన్ అమలు



2లో

# పేద ముస్లింలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం.

- హాజరైన సీఎం చంద్రబాబు
- కొనసాగుతున్న రంజాన్ మాసం
- విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఏపీ సర్కారు
- ముస్లింలతో కలిసి నమాజ్ చేసిన చంద్రబాబు
- ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని హామీ



2లో

# పుష్కరాలలోపే పోలవరం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు- జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాందని తెలిపారు.. 400 కోట్లతో దయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని.. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభజన చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీలను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటు-చేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు-, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

# కాశీనాయన క్షేత్రాన్ని కూల్చేస్తే చర్యలేవి?

(మొదటి పేజీ తరువాయి)

ఆ క్షేత్రానికి రిజర్వ్ చేయాలని, దీనికోసం ఎలాంటి పరిహారం కోరినా, ఎలాంటి ఆంక్షలను విధించినా తు.చ.తప్పక పాటిస్తామని లేఖలో చాలా స్పష్టంగా చెప్పాం. మా ప్రయత్నాలతో కేంద్రం తన చర్యలను నిలుపుదల చేసింది. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్యకూడా తీసుకోలేదు. ఆలయాలపట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణపట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. సీఎం చంద్రబాబు గారి ఆదేశాలమేరకు, డిప్యూటీ సీఎం పర్యవేక్షణలో ఉన్న తన పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన అధికార అహంకారంతో దాడిచేశారు. ఇవిగో ఆధారాలు, ఏమిటీ మీ సమాధానం?

తామే ఉత్తర్వులిచ్చి, తమ చేతులతోనే కాశినాయన క్షేత్రాన్ని కూల్చేసి, వాతలు పెట్టి, వెన్నపూసిన మాదిరిగా ఇప్పుడు మాటలు చెప్తున్నారు. వీళ్ల తీరే అంత? ఈ ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీటీడీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశినాయన క్షేత్రంలో గుడి కూల్చివేతలైనా.. ఇలా ఏదైనా అంతే. ఆలయాలపై వివిధ రూపాల్లో దాడులు చేసేదీ వీళ్లే, అబద్ధాలను ప్రచారం చేసేదీ వీళ్లే, మళ్లీ ధర్మ పరిరక్షకులుగా తమనుతాము చిత్రీకరించుకునేది వీళ్లే. ఒకరు ఆదేశిస్తారు, మరొకరు పర్యవేక్షిస్తారు. సనాతన వాదిగా చెప్పుకుంటూ కాశీనాయన క్షేత్రంలో కూటమి ప్రభుత్వం చేసిన దారుణాలకు బాధ్యత వహించాల్సిన, అటవీశాఖను చూస్తున్న డిప్యూటీ సీఎం, తన శాఖ పరిధిలోనే జరిగిన ఈ కూల్చివేతలపై ఇప్పటివరకూ ఒక్క మాటకూడా మాట్లాడలేదు. ఇలాంటి వీరికి హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా?" అని జగన్ ప్రశ్నించారు.

# ఇంకెక్కడి వసుధైక కుటుంబం?

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన పెద్ద కొడుకును ఇంటి నుంచి బయటికి పంపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది.

ఈ పిటిషన్‌ను జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కుమారుడు తల్లిని అవమానించాడని లేదా ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు తెలిపింది. ఆస్తికి తండ్రి మాత్రమే యజమాని అని చెప్పలేమని, కుమారుడికి కూడా అందులో వాటా ఉంటుందని కోర్టు పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా... తల్లిదండ్రులకు నెలకు రూ.8 వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే... కల్లూ మాల్ మృతి చెందారు. దాంతో సంతోలాదేవి తన పెద్ద కుమారుడికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఆమె పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది. మనమంతా వసుధైక కుటుంబం అనే భావనను నమ్ముతామని, కానీ కుటుంబ ఐక్యతను కాపాడుకోవడంలో విఫలమవుతున్నామని పేర్కొంది. కుటుంబం అనే భావన కనుమరుగవుతోందని, మనం ఒక వ్యక్తి, ఒక కుటుంబం అనే వ్యవస్థకు చేరువలో ఉన్నామని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.

# బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

## తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ



న్యూఢిల్లీ,మార్చి 27 ఆంధ్ర ప్రగతి:బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

# ప్రమాదం కాదు పక్కా ప్లాన్ తో చేసిన హత్యే

## పాస్టర్ ప్రవీణ్ మరణంపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు




అమరావతి,మార్చి 27 ఆంధ్ర ప్రగతి:
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మరణంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణించలేదని, పక్కా ప్రణాళికతో హత్య చేశారని ఆమె ఆరోపించారు. అది హత్యే అని చెప్పడానికి సంఘటనా స్థలంలో అనేక ఆధారాలు కనిపించాయని ఆమె పేర్కొన్నారు. ప్రవీణ్ మరణంపై ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరులు, తోటి పాస్టర్లు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని షర్మిల చెప్పారు.ప్రవీణ్ మృతిపై నెలకొన్న అన్ని సందేహాలను నివృత్తి చేసేలా ఈ కేసులో ఫాస్ట్ ట్రాక్ విచారణ జరిపించి నిజానిజాలు వెలికితీయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ షర్మిల ట్వీట్ చేశారు. కాగా, హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు బైక్‌పై బయలుదేరిన పాస్టర్ ప్రవీణ్ దివాన్ చెరువు-కొంతమూరు హైవేపై అనుమానాస్పద రీతిలో మరణించిన విషయం తెలిసిందే.

# అక్రమంగా ప్రవేశించే వారిని అడుగుపెట్టనివ్వం

(మొదటి పేజీ తరువాయి)

చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చోరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ-ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు.

# కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ

అమరావతి,మార్చి 27 ఆంధ్ర ప్రగతి:
ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు. కడప జిల్లాలో ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ చైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనకాపల్లి జిల్లాలో సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చొక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపోందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు. ఇక్కడ ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది. ఏలూరు జిల్లాలో కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

# పేద ముస్లింలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం.

అమరావతి,మార్చి 27 ఆంధ్ర ప్రగతి:
ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతుండడంతో ఏపీ ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కూటమి పాలనలో ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతామని హామీ ఇచ్చారు. పేదలతో నేనుండాలనేదే నా జీవితాశయం అని స్పష్టం చేశారు. పేదవాళ్లను పైకి తీసుకువచ్చేందుకే ఈ నెల 30న పీ4 అమలుకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు.



## కక్షసాధింపు చర్యలు తీసుకుంటే

# జైల్లో ఉండేవారు

హైదరాబాద్,మార్చి 27 ఆంధ్ర ప్రగతి:
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం



అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

### ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

హైదరాబాద్,మార్చి 27 ఆంధ్ర ప్రగతి: కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిండే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు.

# 'సహకార్ ట్యాక్సీ'...

## ఊబర్, ఓలా, ర్యాపిడోలకు దీటుగా కేంద్రం నూతన విధానం

### త్వరలోనే క్యాబ్ సర్వీసులు - కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి 27 ఆంధ్ర ప్రగతి:
ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ



సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు-సర్వీస్ ప్రొవైడ్లంల్గ÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే దిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా దిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు.
ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

## చంద్రబాబుకు పాదాభివందనం చేసిన జయమంగళ

పోలవరం,మార్చి 27 ఆంధ్ర ప్రగతి: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. సీఎం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పోలవరం చేరుకున్నారు. గంట ఆలస్యంగా వచ్చినా.. ఆయన దాదాపు నాలుగు గంటల పాటు పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద చంద్రబాబుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అయితే, ఇటీవల వైసీపీ నుంచి జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, టీడీపీ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌లు సీఎం చంద్రబాబుకు పాదాభివందనం చేశారు.
తన కాళ్లకు నమస్కరించిన జయమంగళ వెంకటరమణను ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు సీఎం చంద్రబాబు.. 1999లో టీడీపీ నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు జయమంగళ.. 2009 ఎన్నికల్లో కైకలూరు నుంచి పోటీ- చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.. 2019లో పోటీ- చేసి ఓడిపోయారు. అయితే, 2023 ఫిబ్రవరిలో వైసీపీలో చేరి.. ఆ తర్వాత ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు.. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 నవంబర్ 23న వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన ఆయన.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు.
-------------

## పిఠాపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### అధికారులతో సమీక్షించిన పవన్

అమరావతి,మార్చి 27 ఆంధ్ర ప్రగతి:



పిఠాపురం అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు.. ఇకపై వరుసగా సమీక్షలు నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.. పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ- సీఎం పేషి అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అధికారులతో గురువారం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు పవన్. అధికారులతో రివ్యూలో కీలక సూచనలు చేశారు.. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని ఆదేశించారు.. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా పోలీస్ శాఖ చులకన అవుతోందన్న ఆయన.. ప్రతివారం పిఠాపురం అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఆయన.. వేసవిలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండ కూడదు.. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశాను.. పిఠాపురం - ఉప్పాడ రైల్వే గేటు- వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగాం.. రూ.59.7 కోట్లు- నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.. ఇక, ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాం.. 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాం.. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సీహెచ్‌సీ నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాం.. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు- నిధులు వచ్చాయని సమీక్ష సమావేశంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు ..
----

## ఢిల్లీ లిక్కర్ కన్నా ఎపి లిక్కర్ అతిపెద్దది

### ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు





అమరావతి,మార్చి 27 ఆంధ్ర ప్రగతి::లిక్కర్ స్కాంపై ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు లిక్కర్ స్కామ్ జరిగిందన్న ఆయన.. ఇది జగమెరిగిన సత్యం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్.. ఏపీ లిక్కర్ స్కామ్ ముందు పీనట్స్ అంత ఉందని పేర్కొన్నారు.. లిక్కర్ స్కామ్ అతి పెద్ద స్కామ్ అని మొదటినుంచి మేం చెబుతున్నాం.. వైసీపీ నుంచి బయటకు వచ్చి మా పార్టీ నుంచి గెలిచిన ఎంపీ లావు పార్లమెంట్ లో చెప్పారు.. ఇదే విషయంపై కేంద్ర హోంమంత్రికి వినతి పత్రం కూడా ఇచ్చారని తెలిపారు.. విజయసాయి రెడ్డి కూడా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి లిక్కర్ స్కామ్ లో వైఎస్ జగన్ ఏజెంట్ గా ఉన్నాడని చెప్పారన్న ఆయన.. వాళ్ల నాయకులే ఇదంతా చెబుతున్నారు.. లిక్కర్ లో ప్రతి దశలో స్కామ్ జరిగిందని ఆరోపించారు..రాష్ట్రం ఈ స్కామ్ వల్ల వేల కోట్ల ఆదాయం కోల్పోయిందన్నారు మంత్రి కొల్లు.. దీనివల్ల పక్క రాష్ట్రాలు బాగుపడ్డాయన్న ఆయన.. 99 వేల కోట్లు- నగదు లావాదేవీలు జరిగాయి.. లిక్కర్ స్కామ్ పై సీఐడీ, సిట్ విచారణ జరుగుతోందన్నారు.. మరోవైపు, బియ్యం కేసు ఇంకా విచారణ దశలో ఉందని పేర్ని నాని గుర్తు పెట్టు-కోవాలని సూచించారు.. ముందస్తు బెయిల్ వచ్చిందని ఏది పడితే అది వాగితే పేర్ని నానికి బాగోదని వార్నింగ్ ఇచ్చారు.. నాసిరకం బ్రాండ్స్ వల్ల అనేక మంది చనిపోయారు.. సరైన సమయంలో అందరూ అరెస్ట్ అవ్వక తప్పదని పేర్కొన్నారు మంత్రి కొల్లు రవీంద్ర.. కాగా, ఏపీ లిక్కర్ స్కామ్‌పై పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు.. తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కూడా లిక్కర్ స్కామ్‌పై చర్చించిన విషయం విదితమే..ం


## కడప జిల్లా జడ్పీ ఛైర్మన్ పదవిని కైవసం చేసుకున్న వైసీపీ



**కడప**మార్చి 27 ఆంధ్ర ప్రగతి:
కడప జిల్లా జడ్పీ ఛైర్మన్ పదవిని వైసీపీ కైవసం చేసుకుంది. జిల్లాపరిషత్ ఛైర్మన్ గా వైసీపీ జడ్పీటీసీ రామగోవిందరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో పోటీకి టీడీపీ దూరంగా ఉంది. ఛైర్మన్ పదవికి కేవలం వైసీపీ నుంచి మాత్రమే నామినేషన్ రావడంతో రామగోవిందరెడ్డి గెలుపొందినట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. జడ్పీ ఛైర్మన్ గా ఎన్నికైన రామగోవిందరెడ్డి బ్రహ్మంగారిమఠం మండలం జడ్పీటీసీగా రెండు పర్యాయాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లా నేతలతో ప్రత్యేకంగా సమావేశమైన వైసీపీ అధినేత జగన్... రామగోవిందరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.

# ఈకేవైసీ గడువును పొడిగించాలి.

-మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కోటకొండ భాషా.



**ఆంధ్రప్రగతి మహానంది మార్చి 27:**
కూటమి ప్రభుత్వం రేషన్ కార్డులను కుదించేందుకు ఈ నెలాఖరులోపు ఈకేవైసీ కచ్చితంగా చేయించాలని లబ్ధిదారులను ఇబ్బందులను గురిచేయడం తగదని మహానంది మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కోటకొండ భాషా పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ..మహానంది మండలంలో రేషన్ కార్డు దారులందరూ డీలర్ల వద్ద వేలిముద్రలతో ఈకేవైసీ ఈనెల లోపుచేయించాలని, ప్రభుత్వం ప్రకటన చేయటం వల్ల లబ్ధిదారులందరూ ఆందోళన చెందుతున్నారన్నారు. ఈకేవైసీ చేయించుకునేందుకు ప్రభుత్వం గడువును పొడిగించాలన్నారు. మార్చి నెల లోపు ఈ కేవైసీ చేయించకపోతే రేషన్ కార్డులు రద్దు అవుతాయని, దీంతో రేషన్, సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతామని పనులు వదులుకొని రేషన్ దుకాణాల చుట్టు ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు.రేషన్ డీలర్ వద్ద గాని, సచివాలయం వద్ద గాని ప్రజలు ఈకేవైసీ చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.ద


## ఏపీ మోడల్ స్కూల్ కు రహదారి ఏర్పాటు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం మార్చి 27:** పాణ్యం మండలం లో ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ, కళాశాల కు ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో, ఎంపీడీవో పరిశీలన పాణ్యం మండలం లో మోడల్ స్కూల్ ఏర్పడి దాదాపుగా 16 సంవత్సరాలనుండి రహదారి లేక గ్రామస్తుల రోడ్డుమీద 1500 మంది విద్యార్థులు 60మంది అధ్యాపకులు కంకర, గులకరాళ్ల మధ్య 1/2 కేఎం దూరం కాలినడకన నడచుకుంటూ వెళ్ళాలి గత కొన్నిసంవత్సరాలనుండి విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు పోరాటం చేసి అధికారుల చుట్టూ తిరిగి తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ఏర్పడినది. ఎన్ ఎస్ యు ఐ బత్తిని ప్రతాప్ జిల్లా నాయకుడు పిర్యాదు మేరకు, గురువారం నాడు ఎమ్మార్వో నరేంద్ర నాథ్,రెడ్డి ఎంపీడీఓ, ప్రవీణ్ కుమార్, ఈవో ఆర్డీ సచివాలయం సిబ్బంది పరిశీలించారు. గత రెండు రోజులకిందట మోడల్ స్కూల్ కు త్రాగుటకు నీటి బోరు వేశారు విద్యార్థులకు భద్రత, చుట్టూ కంపౌండ్ వాల్, నేషనల్ హైవే రోడ్డు దగ్గర నుండి స్కూల్ దగ్గర వరకు 20 అడుగుల రోడ్డు వెల్లప్ గా ప్రత్యేక సీసీ రోడ్డు తొందరలో ఏర్పాటు చేస్తాము. అని స్థానిక ఇంచార్జి ప్రిన్సిపాల్ , ఫర్జనా కు, మరియు ప్రిన్సిపాల్ దినేష్ బాబు కు తెలిపారు. అనంతరం అధికారులకు, విద్యార్థిలు అధ్యాపకులు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ స్టాఫ్ సిబ్బంది ఈశ్వర్రెడ్డి, వస్రం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫయాజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 27:**
నంద్యాల పట్టణ శివారులోని 38 వార్డ్ వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు స్వగృహం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి, ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ఎండి ఫయాజ్ మాతృమూర్తి షహనాజ్ జ్ఞాపకార్ధంగా మరియు రంజాన్ పండుగ సందర్భంగా పేద వితంతు ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు (రంజాన్ తోఫా) మరియు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మా మాతృమూర్తి జ్ఞాపకార్ధంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు గారిని అభినందించారు. అంతేకాక వార్డు నందు రోడ్లు, డ్రైనేజి, వంటి పనులు తెలుగుదేశం ప్రభుత్వం లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక వార్డు నందు ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్న పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చాడు. అనంతరం తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా లను స్థానిక పేద ముస్లిం మహిళలకు ముఖ్య అతిథుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ఖలీల్ , మున్నా, జోసెఫ్, శ్రీకాంత్ నాయుడు, గోవింద నాయుడు, మహేష్ బాబు, నందం బాబురావు, ముర్తుజావలి , మరాఠీ సూరి, డాక్టర్ కరిముల్ల, షజ్జావలి, ప్రసాద్ రెడ్డి, దిలీప్, జాఫర్, ఉమాకాంతయ్య, సురేంద్ర గౌడ్, నారాయణ, ఇమామ్ హుస్సేన్, హుజార్ భాష, ఖాజా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 27:
నంద్యాలలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అమీర్ బాషా ఆధ్వర్యంలో చీరలు, రంజాన్ తోఫా కిట్లను వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గురువారం నాడు పంపిణీ చేశారు. నంద్యాల పట్టణం లోని రెండు వేల మంది పేద ముస్లిం కుటుంబాలకు చీరలు మరియు రంజాన్ తోఫా కీట్లను వైసీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ.. అధికారం ఉన్న లేక పోయినా ప్రతి సంవత్సరం దాల్మిల్ ఆమీర్ భాష మహిళలకు చీరలు, రంజాన్ తోఫా కిట్లు మహిళలకు అందించడం అభినందనీయమని, దాల్మిల్ అమీర్ కుటుంబాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే ప్రశ్నించాలనీ కోరారు. నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ భాష మరియు మాజీ ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రజలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి , వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేవ నగర్ బాషా, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## భౌతిక శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్

# సేవలు చిరస్మరణీయం

-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ మార్చ్ 27:**
మార్చి 27 న ఎక్స్ కిరణాలను కనుగొన్న జర్మన్ భౌతిక శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ జయంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మార్చి 27 న ఎక్స్ కిరణాలను కనుగొన్న జర్మన్ భౌతిక శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ మార్చి 27 - 1845 న జన్మించారు ఈయన జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. ప్రపంచంలో వైద్యరంగంలో రోగనిర్ధారణకు (రేడియోగ్రఫీ) మరియు రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న శాస్త్రవేత్త. ఈయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగలములోనే కాక భద్రతా రంగంలో ఉపయోగపడుతున్నాయి. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు నోబెల్ బహుమతి పొందాడు. ఈయన 1923 ఫిబ్రవరి 10 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహనుభావులను స్మరించుకుంటు వారి అడుగుజాడలల్లో నడవాలని విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో

# పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కార్యక్రమం.








ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 27:
నంద్యాల పట్టణంలోని శ్రీ రామక్రిష్ణా డిగ్రీ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకంపై బీఎస్సీ వృక్ష శాస్త్రం విభాగం నికి సంభందించిన అధ్యాపకులు శ్రీ. మోహన్ మురళీధర్ మరియు శ్రీకే. ఆంద్రుస్ బీఎస్సీ వృక్ష శాస్త్ర మొదటి, మరియు ద్వితీయ. విధ్యార్థిని విధ్యార్థులకు గత 45 రోజుల నుంచి శిక్షణ ఇవ్వడం జరిగింది. గురువారం పుట్ట గొడుగులు అభివృద్ధి చెందినందున, ఈ విజయోత్సవ సభకు కళాశాల ఛైర్మెన్ ప్రో.జి. రామక్రిష్ణారెడ్డి, అతిథులుగా విచ్చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది. పుట్టగొడుగులు ప్రకృతి యిచ్చిన ప్రసాదం అని, ప్రాచీనా కాలంలో ఏ విధముగా లభించేవి ప్రస్తుత పరిస్థితులలో ఏ విధంగా సాగు చేయాలని వివరించడం జరిగింది. అలుగే డీన్ ఆఫ్ అకాడమిక్ ఆఫీసర్ ప్రగతి రెడ్డి మట్లాడుతు.. పుట్టగొడుగులు ప్రాముఖ్యత, మరియు మాంసాహరానికి మారుగా వీటిని మన అహరపు అలవాట్లు గా చేర్చుకోవటం వలన మన ఆరోగ్యము మెరుగు పడుతుందని వివరించారు. కలాశాల ప్రిన్సిపల్ సబ్బయ్య మాట్లాడుతూ సేంద్రియ పద్దతులలో పుట్టగొడుగులు పెంచడం ఎంతో ఆనంద దాయకముగా ఉందని ఈ పెంపకం ద్వారా విధ్యార్ధిని విద్యార్థులను. స్వయం ఉపాధి వైపు మల్లించ దానికి ఒక గొప్పఅవకాశం అని వివరించారు.
ఈ పుట్టగొడుగల విజయోత్సవ-సభను జయప్రదం చేసిన కళా శాల వృక్షశాస్త్ర విభాగం అధిపతి శ్రీజీ. మోహన్ ము రళీధర్ మరియు కే.ఆంద్ర్యూస్ ను కళాశాల యాజమాన్యం అభినందిస్తూ. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చెపట్టాలని. కళాశాల ఛైర్మన్ ప్రో. జి. రామక్రిష్ణా రెడ్డి సారు పిలుపు నిచ్చారు. ఈకారక్రమానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా సహాకరించిన యాజమాన్యానికి వృక్షశాస్త్ర అధ్యాపకులు జి. మోహన్ మురళీధర్ మరియు కే. ఆంద్ర్యూస్, అటెండర్. బలచంద్రుడు. దన్యవాదములు తెలియ జేశారు.

## వైసిపి నాయకులు రామ సుబ్బారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 27:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వరపురం గ్రామం వైసిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి తండ్రి రామ సుబ్బా రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఇంటికి రావడం జరిగింది వారిని నేడు వెంకటేశ్వర రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పరామర్శించి ధైర్యంగా ఉండాలంటూ తెలియజేశారు అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు కొన్ని రోజులు జాగ్రత్తలు వహిస్తే త్వరగా కోలుకుంటారని అన్నారు. వారి వెంట వైసిపి నాయకులు దేశం సుధాకర రెడ్డి ,సోమశేఖర్ రెడ్డి ,సుదర్శన్ రెడ్డి, గ్రామ వైసిపి ఉన్నారు.

# మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

## ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు
## ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్

అమరావతిమార్చి 27 ఆంధ్ర ప్రగతి
తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర



విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఈకేవైసీ గడువు మూడు నెలలు పొడిగించాలి.

## ఈకేవైసీ పేరుతో రేషన్ కార్డుల కోత తగదు. - రేషన్ పంపిణీలో కందిపప్పు ఇవ్వాలి. : సిపిఐ

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 27:**
రాష్ట్రంలో తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ హాయంలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోగా ఉన్న కార్డులను కుది%శీ%చేందుకు ఈ నెలాఖరులోపు ఈకేవైసీ కచ్చితంగా చేయించాలని లబ్ధిదారులను భయాందోళనకు గురి చేయడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ ఒక ప్రకటనలో అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు దారులందరూ డీలర్ల దగ్గర వేలిముద్రలతో ఈకేవైసీ ఈనెల 31 లోపుచేయించాలని ప్రభుత్వ ప్రకటన చేయటం వల్ల లబ్ధిదారులందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారని కుటుంబాల్లో నీ




కొంతమంది ఉపాధి కోసం, చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వాళ్ళు కుటుంబం తో కలిసి ఈకేవైసీ చేయించుకునేందుకు గడువు జూన్ చివరి వరకు పొడిగించాలన్నారు.
ఈ నెలాఖరు సోమవారం లోపు ఈ కేవైసీ చేయించకపోతే రేషన్ కార్డు కట్ అవుతాదని, తద్వారా రేషన్ మరియు సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతామని పనులు పోగొట్టుకొని రేషన్ షాపుల చుట్టు ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. బాడుగ ఇళ్లలోని కార్డుదారులు రేషన్ కార్డుల ఈ కేవైసీ చేయించుకునేందుకు ఇక్కడ కాదు అక్కడ అంటూ.. అక్కడ కాదు ఇక్కడ అంటూ లబ్ధిదారులు పలు రేషన్ షాపుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో ఎక్కడైనా , రేషన్ డీలర్ వద్ద గాని, సచివాలయం వద్ద గాని చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో బియ్యం, చెక్కర తో పాటు ఇవ్వవలసిన కందిపప్పు పంపిణీ సక్రమంగా జరగడం లేదని, అందరికీ కందిపప్పు సరఫరా చేయాలన్నారు. సచివాలయాల్లోనూ ,రెవెన్యూ కార్యాలయంలోనూ కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించి వెంటనే మంజూరు చేసేందుకే కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# పాస్టర్ ప్రవీణ్ మరణంపై అనుమానాలు నివృత్తి చేయాలి

## -కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్. -పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కొవ్వొత్తుల నిరసన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 27:**
నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ నందు కె.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన చేశారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు పుల్లా నరసింహులు అధ్యక్షత వహించి నడిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్రిస్టియన్స్ జేఏసీ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ మన్యం జానయ్య, కెవిపిఎస్ జిల్లా బాధ్యులు యేసు రత్నం మాట్లాడుతూ ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై ఉన్న అనుమానాలు నివృత్తి చేయాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన డిమాండ్ చేశారు.ఈ నెల 25న రాజమండ్రి వద్ద పాస్టర్ ప్రవీణ్ రోడ్డు పక్కన చనిపోయి పడి ఉండడం గమనించిన స్థానికులు కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఆయన మృతదేహాన్ని చూసిన వారు మాత్రం ఆయన్ని ఎవరో చంపి పడివేసి ఉంటారని ఆరోపిస్తున్నారు. పెదాలపై గాయాలున్నాయని, రాడ్డుతో కొట్టినట్టు గాయాలు కనపడుతున్నాయని అంటున్నారు. క్రైస్తవ సోదరుల ఆందోళనతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. గతంలో పాస్టర్ ప్రవీణ్ పగడాలను చాలామంది బెదిరించారని, ఆయనపై దాడి చేస్తామని కూడా హెచ్చరించారని చెబుతున్నారు. ఇటీవల ప్రవీణ్ పగడాల సైతం తనపై దాడి జరిగే అవకాశం ఉందని బాహాటంగానే వ్యాఖ్యానించినట్టు గుర్తు చేస్తున్నారు. పోలీసులు ఆయనకు రక్షణ కల్పించలేకపోయారని వారు అన్నారు. కొంతకాలంగా యూట్యూబ్ ఛానల్స్, సోషల్




మీడియాలో తమ వర్గం గొప్పది అంటే తమ వర్గం గొప్పది అంటూ ఆయా వర్గాలకు చెందిన వారు ఇంటర్వ్యూ లలో ఘాటుగా వ్యాఖ్యానించుకోవడం చూస్తూనే ఉంటున్నాం. ఇంటర్వ్యూలను దాటుకొని ఇప్పుడు ఏకంగా సోషల్ మీడియాలో పరస్పరం ఛాలెంజ్ లు చేసుకుంటూ.. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. పలు చోట్ల అయితే ఏకంగా దాడులు చేసుకుంటున్న ఘటనలు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వేళ.. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందిన ఘటన ఏ పరిస్థితులకు దారి తీస్తుందో ప్రభుత్వాలు ఆలోచించాలని వారు అన్నారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మతోన్మాదులు రెచ్చిపోతున్నారని, మనది లౌకికవాద దేశం హిందూ ముస్లిం క్రిస్టియన్ అందరూ కలిసికట్టుగా జీవిస్తున్న దేశమిది ఇలాంటి దేశంలో కొందరు మతోన్మాదులు గొడవలు పెట్టే బ్రతకడానికి చూస్తున్నారని వారు అన్నారు. తక్షణమే ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డి లక్ష్మణ్ మాట్లాడి మద్దతు ప్రకటించారు, ఈ ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నిజానిజాలు వెల్లడించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జస్టిన్ జేఏసీ నాయకులు పీటర్ మోహన్ బాబు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు.అదేవిధంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట లింగం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మనోహర్, భాను, స్వాతి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించండి.

**-జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 27:**
జిల్లాలో మాదకద్రవ్యాల సమూల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలోని




విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని...గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న మెడికల్ దుకాణాల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేందుకు సంబంధిత వ్యవసాయం ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలకు బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపర్డెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాథ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.

**-భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించండి.**

**-నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని దిశా నిర్దేశం.**

**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం మార్చి 27:
ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్త , అడిషనల్ డీజీపీ %ద% ఓ మధుసూదన్ రెడ్డి మరియు కర్నూల్ రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఆదేశాలు మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాష్ట్రంలో అక్కడక్కడ జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఈసారి శ్రీశైలం మహా పుణ్య క్షేత్రం ఉగాది బ్రహ్మోత్సవాలకు భారీ



బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉగాది బ్రహ్మోత్సవాలకు నంద్యాల, కర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాలు నుండి 6 మంది డి.ఎస్.పి లు, 40 మంది సీఐ లు, 100 మంది ఎస్సై లు, సుమారు 1500 మంది సివిల్ పోలీసులు, 200 మందిన ఆర్మడు పోలీసులు, 200 మంది ఏపీఎస్పీ పోలీసులు మరియు 100 మంది స్పెషల్ పార్టీ పోలీసు లను బందోబస్తు విధులలో ఉపయోగిస్తున్నారు.అంతేకాక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం సుమారు 800 సీసీ కెమెరాలు మరియు 3 డ్రోన్ తో శ్రీశైల పరిసర ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.దొంగతనాలు జరగకుండా ఉండేందుకు క్రైమ్ పోలీసు లను ఏర్పాటు చేయడం జరిగింది.గుడిలోకి ప్రవేశించు మార్గాలలో బాంబు డిస్పోసల్ టీం క్యూ లైన్స్ వద్ద భక్తులను తనికి చేసేందుకు హెచ్ హెచ్ ఎం డి లు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో నంద్యాల అడిషనల్ ఏ ఆర్ చంద్రబాబు, ఆత్మకూర్ డి.ఎస్.పి శ్రీ రామంజి నాయక్, శ్రీశైలం 1 టౌన్ సీఐ జి. ప్రసాదరావు పాల్గొన్నారు.

# ఉగాది కిట్స్ పంపిణి చేసిన

## ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగమహేష్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 27:**నంద్యాల పట్టణంలోని వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారిశాల నందు ఉగాది పండుగని పురస్కరించుకొని భవనాశి వెంకట్ సుబ్బయ్య శెట్టి, వెంకమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ఆర్య వైశ్య కుటుంబాలలో పండుగ సంతోషం నింపాలి అని సదుపుదేశంతో సుమారు 3,00,000/- విలువ గల నిత్యావసర సరుకులు ఉన్న ఉగాది కిట్లను 350 కుటుంబాలకు అందచేసిన నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధమ అధ్యక్షులు భవనాశి నాగమహేష్.ఈ సందర్బంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎప్పుడు లేని విధంగా వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ సారి ఉగాది పండుగను ప్రతి పేద ఆర్య వైశ్యుడు సంతోషంగా జరుపుకోవాలని ఉదేశంతో తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వార పంపిణి చేశాం అన్నారు. అలాగే ప్రతి ఆర్య వైశ్యుడికి జిల్లా సంఘం తరుపున్న మును ముందు పేద విద్యార్థులకు వేసవిలో కంప్యూటర్ శిక్షణ మరియు తమ సహాయ సహకారాలు ఉంటాయి అన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాశీ అనపూర్ణ సత్ర సముదాయల అధ్యక్షుడు భవనాశి వాసు,జిల్లా సంఘం కార్యదర్శి కాల్వ విజయ్ శేఖర్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు,అమావారిశాల ఉపాధ్యక్షులు మిర్యాల రాంప్రసాద్,అమావారిశాల కార్యదర్శిలు బైసాని రామశేషు,కృష్ణ రావు, త్రివిక్రమ్ మరియు వివిధ వైశ్య సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అంకిత భావం ముఖ్యం.!

**-హర్షవర్ధన్ సేవలు చిరస్మరణీయం.**

**-మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ పదవీ విరమణ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ ప్రసంగం.**



ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 27:
ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగులుగా ప్రజలకు చేరువై, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించే ఉద్యోగులందరికీ సమాజంలో గుర్తింపు ఉన్నత స్థానంలో ఉంటుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఐఏఎస్ పదవీ విరమణ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. కార్యదర్శి హర్షవర్ధన్ ఈ నెల 31 న పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని అన్నారు.విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తే, వారి వ్యక్తిత్వానికి, క్రమశిక్షణతో కూడిన సేవలకు తప్పనిసరిగా గుర్తింపు ఏర్పడుతుందని అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె.హర్షవర్ధన్ ప్రభుత్వ సర్వీసులో వివిధ హోదాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పదవి విరమణ అనంతరం భగవంతుని కృపాకటాక్షాలతో , ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు.

**-తెలుగు వారి ఖ్యాతిని ఖండాంతరాలు దాటి చాటి చెప్పిన మగధీరుడు.**



ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ మార్చి 27: రంగస్థలం అయినా, రాజకీయమైనా, సేవా భావమైనా మెగా ఫ్యామిలీ తర్వాతే అంటూ అని చాటి చెబుతూ...తండ్రికి తగ్గ తనయుడిగా బాబాయికి తగ్గ వినయుడిగా అన్నిటికీ మించి యువతకు రోల్ మోడల్ గా నడుచుకుంటూ పద్మవిభూషణ్ కొణిదల చిరంజీవి గారి సేవా భావాన్ని ముందుకు తీసుకుపోగల వారసుడు శ్రీ కొణిదల రామ్ చరణ్ గారికి జన్మదినం సందర్భంగా ఆళ్ళగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో మెగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆళ్ళగడ్డ అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రాచంశెట్టి చిన్న పెద్దయ్య, జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య. రామ్ చరణ్ గారు రాబోయే చిత్రాలు మరింత విజయం సాధించాలని, తండ్రికీ తగ్గ తనయుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెగా అభిమానులు ఆంజనేయులు, శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, గుర్రప్ప, జగదీష్, చైతన్య, రామయ్య, శ్రీనివాసులు, శ్రీరామ్ యాదవ్, మధు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై దాడులు..

## 24 మంది బైండోవర్.

**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 27:**
మహానంది మండలంలోని గోపవరం గ్రామంలో బెల్ట్ షాప్ లపై దాడులు నిర్వహించి 13 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామని నంద్యాల ఎక్సైజ్ సిఐ కృష్ణమూర్తి గురువారం పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామన్నారు. దీంతోపాటు నవోదయ రెండు లో భాగంగా పాణ్యం మండలానికి చెందిన నాటు సారా విక్రయించే పాత ముద్దాయిలు 24 మందిని బైండోవర్ చేసి పాణ్యం తాసిల్దార్ ముందు హాజరు పరిచామన్నారు. నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. నాటు సారా అమ్మకం, తయారీ, గంజాయి క్రయవిక్రయాలు తదితర వాటికి సంబంధించి సమాచారం అందజేస్తే దాడులు నిర్వహిస్తామన్నారు. సమాచారం అందజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.4 మద్యం షాపులను తనిఖీ చేసి వాటి నుండి నమూనాలు సేకరించమని ఎక్సైజ్ సిఐ కృష్ణమూర్తి తెలిపారు.



## వచ్చే నెల నుంచి ఆసియా ఛాంపియన్‌షిప్..

# భారత్‌కు కఠిన సవాల్ !



బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్ 2025 వచ్చే నెల (ఏప్రిల్) 8 నుండి 13వ తేదీ వరకు జరగనుంది. అయితే, ఈ టోర్నమెంట్‌లో, భారత్ స్టార్ ఆటగాళ్లందరూ మొదటి రౌండ్‌లో టఫ్ ఫైట్ ఎదుర్కోవలసి ఉంటుంది. తొలి రౌండ్లలో భారత్ ప్లేయర్లను ఎదురుక్కొనేందుకు చాలా మంది కఠినమైన ప్రత్యర్థులు ఎదురు చూస్తున్నారు. భారత్ స్టార్ షట్లర్, 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత లక్ష్య సేన్.. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనలిస్ట్ అయిన చైనీస్ తైపీకి చెందిన లీ చియా-హావోతో తన ప్రారంభ మ్యాచ్ ఆడన్నాడు. మరో స్టార్ ప్లేయర్ హెచ్ ఎస్ ప్రణయ్ తన తొలి మ్యాచ్‌లో చైనాకు చెందిన గువాంగ్ జు లుతో తలపడనున్నాడు. మహిళల సింగిల్స్‌లో, పివి సింధు ఇండోనేషియాకు చెందిన ప్రపంచ 34వ ర్యాంకర్ ఎస్టర్ నురుమి ట్రై వార్డోయోతో తన ప్రచారాన్ని ప్రారంభించనుంది, ఆమె స్వదేశీయులు కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు.

బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలి రౌండ్ వివరాలు

పురుషుల సింగిల్స్ :
లక్ష్య సేన్ VS లీ చియావో-హావో (చైనీస్ తైపీ)
హెచ్‌ఎస్ ప్రణయ్ VS గ్వాంగ్ జు లు (చైనా)
ప్రియాంషు రాజావత్ VS కాంటఫోన్ వాంగ్‌చారోయెన్ (థాయ్‌లాండ్)
కిరణ్ జార్జ్ VS క్వాలిఫైయర్

మహిళల సింగిల్స్ :
పివి సింధు VS ఎస్టర్ నురుమి ట్రై వార్డోయో (ఇండోనేషియా)
అనుపమ ఉపాధ్యాయ VS రచ్చనోక్ ఇంటనాన్ (థాయ్‌లాండ్)
మాళవిక బన్సోడ్ VS ఫాంగ్ జీ గావో (చైనా)
ఆకర్షి కశ్యప్ VS యు హాన్ (చైనా)

పురుషుల డబుల్స్ :
హరిహరన్ అంశకరుణన్/రూబన్ కుమార్ రెతినసబాపతి VS క్వాలిఫైయర్
పృథ్వీ కృష్ణమూర్తి రాయ్/సాయి ప్రతీక్ కె VS చీ చియు హ్సియాంగ్/వాంగ్ చి-లిన్ (చైనీస్ తైపీ)

మహిళల డబుల్స్ :
ట్రీసా జాలీ/గాయత్రి గోపీచంద్VSక్వాలిఫైయర్
ప్రియా కొంజెంగ్‌బామ్/శ్రుతి మిశ్రా VS సంగ్ షువో యున్/యు చియెన్ హుయ్ (చైనీస్ తైపీ)

మిక్స్‌డ్ డబుల్స్ :
రోహన్ కపూర్/రుత్విక శివాని గద్దె VSయాప్ రాయ్ కింగ్/సియోవ్ వాలెరీ (మలేషియా)
సతీష్ కరుణాకరన్/ఆద్య వారియత్ VS గో సూన్ హుత్/లై షెవోన్ జెమీ (మలేషియా)
ధృవ్ కపిల/తనీషా క్రాస్టో VS హూ పాంగ్ రాన్/చెంగ్ సు యిన్ (మలేషియా)
ఆశిత్ సూర్య/అమృత ప్రముత్తేష్ VSక్వాలిఫైయర్

ఇదిలా ఉండగా, పురుషుల డబుల్స్‌లో, భారత్ కు పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ %-% సాయి ప్రతీక్ కె తోపాటు హరిహరన్ అంసకరుణన్ %-% రూబన్ కుమార్ ద్వయం ప్రాతినిధ్యం వహిస్తుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో రోహన్ కపూర్/రుత్విక శివాని గద్దె, సతీష్ కరుణాకరన్/ఆద్య వారియత్, ధృవ్ కపిల/తనీషా క్రాస్టో, అసిత్ సూర్య/అమృత ప్రముత్తేష్ పాల్గొంటారు.



# ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది

## రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్



బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. అదనంగా 20 పరుగులు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో గౌహతి వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రియాన్ పరాగ్.. ప్రణాళికలను అమలు చేయలేకపోయామని చెప్పాడు. క్వింటన్ డికాక్ అసాధారణ బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను దెబ్బ తీసాడన్నాడు.'ఈ వికెట్‌పై 170 పరుగులు మంచి స్కోర్. మేం 170 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్ చేశాం. ఈ వికెట్ గురించి తెలిసే నేను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాను. కానీ మేం 20 పరుగులు తక్కువగా చేశాం. బౌలింగ్‌లో క్వింటన్ డికాక్‌ను త్వరగా ఔట్ చేయాలనేది మా ప్లాన్. కానీ అది జరగలేదు. దాంతో మేం మిడిల్ ఓవర్లలో అతన్ని ఔట్ చేయాలని ప్రయత్నించాం. కానీ అతను అసాధారణ బ్యాటింగ్‌తో విజయాన్ని లాగేసుకున్నాడు. అతనికి హ్యాట్సాఫ్. నేను నెంబర్ 3లో బ్యాటింగ్ చేయడం సంతోషంగా ఉంది. గతేడాది నేను నాలుగో స్థానంలో ఆడాను. చాలా సంతోషంగా ఆ బాధ్యతను నిర్వర్తించాను.ఈ ఏడాది మా టీమ్‌మేనేజ్‌మెంట్ మూడో స్థానంలో ఆడాలని చెప్పింది. కాబట్టి జట్టు కోరుకున్న స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు నేను ప్రొఫెషనల్‌గా సిద్దంగా ఉండాలి. ఈ విషయంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గతేడాదితో పోలిస్తే.. ఈ సారి మా జట్టు చాలా యంగ్‌గా ఉంది. సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. మేం మెరుగైన ప్రదర్శన చేస్తున్నా.. సమష్టిగా రాణించడంలో విఫలమవుతున్నాం. మేం కలిసి కట్టుగా రాణిస్తే ఫలితాలు మాకు అనుకూలంగా వస్తాయి. మేం తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుంటాం. మళ్లీ రిపీట్ కాకుండా చూసుకుంటాం. ఫ్రెష్ మైండ్‌సెట్‌తో చెన్నైలో అడుగుపెడుతాం.'అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు.

# ఇంగ్లాండ్ సిరీస్ కు టీమిండియా కెప్టెన్ గా బుమ్రా ?



వచ్చే జూన్ లో ఇండియా ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ పర్యటన చేయబోతోంది. అందులో ఐదు టెస్టులను ఆడబోతోంది. జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ ద్వారా 2027 ఐసీసీ టెస్టు చాంపియన్ షిప్ ను టీమిండియా మొదలు పెట్టనుంది. అయితే ఇంగ్లాండ్ సిరీస్ కు కెప్టెన్ రోహిత్ శర్మ వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని రోహిత్ సారథ్యంలోనే భారత్ నెగ్గిన నేపథ్యంలో, ఈ సిరీస్ కు కూడా అతడినే కెప్టెన్ గా ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. నిజానికి టెస్టుల్లో రోహిత్ ప్రదర్శన అంత బాగా లేదు. అటు ఆటగాడిగా, ఇటు కెప్టెన్ గా తను గతేడాది ఘోరంగా విఫలమయ్యాడు. ముఖ్యంగా తను కెప్టెన్ గా ఉన్నప్పుడే సొంతగడ్డపై 12 ఏళ్ల తర్వాత భారత్ టెస్టు సిరీస్ కోల్పోయింది. న్యూజిలాండ్ 3-0తో ఇండియాను క్లీన్ స్వీప్ చేసింది. అలాగే ఆస్ట్రేలియాలో సిరీస్ ను 3-1తో కోల్పోయింది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్ కు వెళ్లే అర్హతను భారత్ కోల్పోయింది. అలాగే ప్లేయర్ గాను తాను ఈ సిరీస్ లో ఘోరంగా విఫలమయ్యాడు. కెప్టెన్ గా టీమ్ ను లీడ్ చేస్తూ, ఫామ్ కోల్పోవడంతో సిడ్నీలో జరిగిన ఆఖరి టెస్టులో రోహిత్ తనకుతానుగా తప్పుకున్నాడు. ఈ మ్యాచ్ కు జస్ప్రీత్ బుమ్రా సారథ్యం వహించాడు. ఇక ఆ సిరీస్ లో మూడు టెస్టులాడి కేవలం 31 పరుగులు మాత్రమే హిట్ మ్యాన్ చేశాడు. అయితే ఆ తర్వాత నుంచి భారత జట్టు స్థిరపడింది. సొంతగడ్డపై ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది. అలాగే మెగా టోర్నీని నెగ్గింది. అందుకే రోహిత్ సారథ్యంపై నమ్మకముంచి, జట్టు పగ్గాలు అతనికే అప్పజెప్పనున్నారు. 2007లో చివరిసారిగా ఇంగ్లాండ్ లో టెస్టు సిరీస్ నెగ్గిన భారత్, అప్పటి నుంచి మరో సిరీస్ కోసం ఎదురు చూస్తోంది. ఐపీఎల్ చివరివారంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయనున్నారు.

# పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్..

## మార్చి 31లోపే పూర్తి చేయాల్సిన పనులు




మరి కొన్ని రోజుల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఆ తరువాత ఐటీఆర్ సీజన్ 2025 ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది డిసెంబర్ వరకూ ఐటీఆర్ దాఖలుకు సమయం ఉన్నా నిర్లక్ష్యం వద్దని నిపుణులు చెబుతున్నారు. ఐటీఆర్ దాఖలుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపే కొన్ని పనులు చక్కబెట్టాలని చెబుతున్నారు. మరి అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.తప్పులు లేని కచ్చితమైన ఐటీఆర్ ఫైలింగ్స్‌తో అన్నిరకాల డిడక్షన్స్, మినహాయింపులు పొందొచ్చు. శాలరీలు తీసుకునేవారు. ఫ్రీలాన్సర్, వ్యాపారాలు ఇలా ఎవరైనా సరే టాక్స్ రిటర్నులు దాఖలు చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

పాత పన్ను విధానం ఎంచుకున్న వారు పన్ను మినహాయింపులపై నిర్ధారణకు రావాలి. సెక్షన్ 80సీ, 80డీ, 80జీ ఆధారిత పెట్టుబడులకు సంబంధించిన చెల్లింపులన్నీ ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపే పూర్తిచేయాలి.టీడీఎస్ లెక్కలు కచ్చితంగా ఉండేందుకు ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తమకు వర్తించే పన్ను మినహాయింపులకు సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నింటినీ తాము పని చేస్తున్న సంస్థలకు మార్చి 31లోపే ఇవ్వాలి. దీనితో డిడక్షన్స్ లాభాలను పూర్తి స్థాయిలో పొందొచ్చు. ఇవే కాకుండా, డిడక్షన్స్‌కు సంబంధించి ఇతర మార్పులు ఏమైనా ఉంటే త్వరగా మీ సంస్థలకు సమాచారం అందించాలి.మీరు చెల్లించాల్సిన పన్ను పది వేలు దాటితే ముందస్తు పన్ను చెల్లింపులను మార్చి 31 లోపే పూర్తి చేయాలి. లేదా పెనాల్టీలు చెల్లించాల్సి ఉంటుంది.


క్యాపిటల్ గెయిన్స్, నష్టాలను ముదింపు వేసుకునేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభనష్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. పన్ను భారం తగ్గించుకునేందుకు ఇతర అవకాశాలు ఉన్నాయేమో పరిశీలించాలి. ట్యాక్స్ లాస్ హార్వెస్టింగ్ స్ట్రాటజీపై దృష్టి పెట్టాలి.

ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోపే ఫార్మ్ 26ఏఎస్, యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్, టాక్స్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్‌లల్లో టీడీఎస్, ముందస్తు పన్ను చెల్లింపులు, సెల్ఫ్ ఎసెస్‌మెంట్ వివరాలు అప్‌డేట్ అయ్యేలా జాగ్రత్త పడాలి. కంపెనీలు దాఖలు చేసే టీడీఎస్ వివరాలు.. ఫార్మ్ ఏఎస్, ఏఐఎస్, టీఐఎస్ సరిపోయాయో లేదో ఉద్యోగులు చెక్ చేసుకోవాలి. ఏమైనా తేడాలు ఉంటే ఆ మేరకు మార్పులు చేర్పులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలన్నీ మార్చి 31 లోపే పూర్తి చేసుకుంటే ఆ తరువాత ఐటీఆర్ ఫైలింగ్ సులభం అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

# హైదరాబాద్ ఓటమి

## చితక్కొట్టిన పూరన్.. హైదరాబాద్‌పై లఖ్‌నవూ సునాయాస విజయం





హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లఖ్‌నవూ ఘన విజయం సాధించింది. హైదరాబాద్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి విజయ కేతనం ఎగురవేసింది పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై చక్కగా బౌలింగ్ చేసింది. 300 పరుగులు కొట్టాలని ప్లాన్ చేసుకున్న హైదరాబాద్‌ను 200 లోపే ఆపేసింది. శార్దూల్ ఠాకూర్ 4 వికెట్లతో హైదరాబాద్ పతనాన్ని శాసించాడు. అనంతరం నికోలస్ పూరన్ (26 బంతుల్లో 6 సిక్స్‌లు, 6 ఫోర్లతో 70) వీర విహారంతో లఖ్‌నవూ 16.1 ఓవర్లలోనే విజయం సాధించింది.

టాస్ గెలిచిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో సన్‌రైజర్స్ మొదటి బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసింది. లఖ్‌నవూ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ (4/34) రాణించడంతో హైదరాబాద్ బ్యాటర్లు తడబడ్డారు. మొదటి నుంచి ఇబ్బంది పడ్డ అభిషేక్ శర్మ (6)ను శార్దూల్ ఠాకూర్ అవుట్ చేశాడు. ఆ తర్వాత బంతికే ఇషాన్ కిషన్ (0)ను కూడా పెవిలియన్‌కు చేర్చాడు.

ఒకవైపు వికెట్లు పడుతున్నా ట్రావిస్ హెడ్ (28 బంతుల్లో 3 సిక్స్‌లు, 5 ఫోర్లతో 47) పరుగులు చేశాడు. బౌండరీలతో హెూరెత్తించాడు. అయితే ప్రమాదకరంగా మారుతున్న ట్రావిస్ హెడ్‌ను ప్రిన్స్ యాదవ్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత క్రీజులో నితీష్ కుమార్ రెడ్డి (32), హెన్రిచ్ క్లాసెన్ (26) కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. చివర్లో అనికేత్ (13 బంతుల్లో 36), ప్యాట్ కమిన్స్ (4 బంతుల్లో 18) కీలకమైన పరుగులు చేశారు.

లఖ్‌నవూ బౌలర్లలో శార్దూల్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ప్రిన్స్ యాదవ్, ఆవేశ్ ఖాన్, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్, దిగ్వేశ్ సింగ్ ఒక్కో వికెట్ తీశారు. దీంతో హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసింది. లఖ్‌నవూ బ్యాటర్ల ముందు 191 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది. బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ పూరన్, మిచెల్ మార్ష్ (30 బంతుల్లో 52) రాణించడంతో లఖ్‌నవూ గెలుపునకు చేరువైంది. పంత్ (15), బదోనీ (6) ఔటైనా అప్పటికే విజయం ఖరారు కావడంతో లఖ్‌నవూను మిల్లర్ (13 నాటౌట్), సమద్ (22 నాటౌట్) విజయతీరాలకు చేర్చారు. హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 2 వికెట్లు దక్కించుకున్నాడు



# దేవుడు రాసిపెట్టినంత కాలం బతికేస్తా



## బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలపై సల్మాన్ ఖాన్ వైరాగ్యం..
## సికందర్ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో స్పందన

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ను హతమారుస్తామని బిష్ణోయ్ గ్యాంగ్ పదే పదే హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే. సల్మాన్ ఖాన్ ను అంతమొందించేందుకు పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రయత్నించింది. ఈ హెచ్చరికలు, హత్యాయత్నాలపై సల్మాన్ ఖాన్ తాజాగా స్పందించారు. తన తాజా చిత్రం 'సికందర్' ప్రమోషన్ కార్యక్రమంలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ.. దేవుడు రాసిపెట్టినంత కాలం జీవిస్తానని వైరాగ్యంతో స్పందించారు. తన జీవితం అల్లా చేతుల్లో ఉందని, ఆయన ఎంతకాలం జీవించాలని రాశాడో తెలియదని అన్నారు. ఎవరు ఎంత కాలం జీవించాలని దేవుడు ముందే రాసిపెడతాడని సల్మాన్ చెప్పారు. ఎవరూ కూడా శాశ్వతంగా భూమిమీదే ఉండిపోలేరని, ఆయుష్షు ఉన్నంతకాలం జీవించక తప్పదన్నారు.ఇదిలా ఉండగా, ఇటీవల ముంబైలోని సల్మాన్ అపార్ట్ మెంట్ వద్ద ఇద్దరు యువకులు కాల్పులు జరపడం తెలిసిందే. ఈ ఘటనపై స్పందిస్తూ బిష్ణోయ్ గ్యాంగ్ అప్పట్లో ఓ ప్రకటన విడుదల చేసింది. కాల్పులకు పాల్పడింది తమ మనుషులేనని, సల్మాన్ ను హతమార్చేందుకు ప్రయత్నించామని తెలిపింది. కృష్ణ జింకలను వేటాడిన ఘటనకు సంబంధించి బిష్ణోయ్ కమ్యూనిటీకి సల్మాన్ బహిరంగ క్షమాపణ చెబితే అతడిని ప్రాణాలతో వదిలేసే విషయం ఆలోచిస్తామని పేర్కొంది. కాల్పుల ఘటన నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం సల్మాన్ ఖాన్ భద్రతను భారీగా పెంచింది.

## రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్..
# 'పెద్ది' ఫస్ట్ లుక్ !







గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఆర్‌సీ 16. ఈరోజు చెర్రీ బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. అలాగే ముందు అనుకున్నట్టే ఈ చిత్రానికి 'పెద్ది' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. 'పెద్ది' ఫస్ట్‌లుక్ సింప్లీ సూపర్బ్‌గా ఉంది. గుబురు గడ్డం, పొడవాటి జట్టుతో చరణ్ ఊరమాస్ లుక్‌లో అదరగొట్టారు. ఈ చిత్రంలో చెర్రీ పక్కన హీరోయిన్‌గా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటిస్తుండగా... శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ బాణీలు అందిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

# 'వీర ధీర శూర'
## వచ్చేస్తోంది..!




తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వీర ధీర శూర' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు ఎస్.యు.అరుణ్ కుమార్ డైరెక్ట్ చేయగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యింది. అయితే, నేడు(మార్చి 27) ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది.
కానీ, కొన్ని కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ ఆలస్యం అయ్యింది. కొన్ని సమస్యలు తలెత్తడంతో ఈ సినిమా రిలీజ్ లేట్ అయ్యిందని మేకర్స్ చెప్పుకొచ్చారు. దీంతో మరి ఈ సినిమా నేడు రిలీజ్ అవుతుందా లేదా అనే సందేహం ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ విషయంపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్ర రిలీజ్‌కు సంబంధించిన అన్ని సమస్యలు తొలగిపోయాయని.. నేటి సాయంత్రం నుంచి ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతుందని మేకర్స్ స్పష్టం చేశారు.
దీంతో విక్రమ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుండగా జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.




# శ్రుతిహాసన్ కలల డైరెక్టర్



విశ్వనటుడు కమల్ హాసన్ వారసురాలిగా శ్రుతి హాసన్ చిత్ర పరిశ్రమలోకి వచ్చి రాణిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తమిళ, తెలుగు, హిందీ చిత్రాల్లో నటించింది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. ఎంతో మంది హీరోలతో ..మరెంతో మంది స్టార్ డైరెక్టర్లతో పనిచేసింది. సాధారణంగా ఏ హీరోయిన్ అయినా పనిచేయాలనే డైరెక్టర్ ఎవరు? అంటే వెంటనే మణిరత్నం పేరు చెబుతుంటారు.ఆయన జానర్ మంచి రొమాంటిక్ స్టోరీల్లో నటించాలని ఆశ పడుతుంటారు. ఆ తర్వాత శంకర్ పేరు వినిపిస్తుంది. ఇండియన్ సినిమాలో వీళ్లిద్దరు ఎంతో ప్రత్యేకమైన డైరెక్టర్లు. కాలం మారినా..తరాలు మారినా? వాళ్లతో పనిచేయడం అన్నది ప్రతీ నటి ఓ డ్రీమ్గా భావిస్తుంది. కానీ శ్రుతి హాసన్ డ్రీమ్ లో ఆ స్టార్ డైరెక్టర్లు ఇద్దరు లేరు. శ్రుతి హాసన్ కలల డైరెక్టర్ ఎవరు? అంటే యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్ పేరు చెప్పింది.ఈయన పట్టు మని పది సినిమాలు కూడా తీయలేదు. చేసింది నాలుగైదు సినిమాలే. అయితే దర్శకుడిగా తనకంటూ ఓ బ్రాండ్ ని క్రియేట్ చేసుకున్నాడు. పాన్ ఇండియా మార్కెట్ లో లోకేష్ అంటే ఓబ్రాండ్. తనకంటూ ఓ యూనివర్స్ ని క్రియేట్ చేసుకుని సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడతను సూపర్ స్టార్ రజనీ కాంత్ హీరోగా %-%కూలీ%-% చిత్రం తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.ఇందులో శ్రుతి హాసన్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఆ రకంగా శ్రుతి హాసన్ డ్రీమ్ %-%కూలీ%-% చిత్రంతో నెర వేరుతుంది. ఈ సినిమా కంటే ముందే అమ్మడు లోకష్ తో కలిసి ఓ యాడ్ షూడ్ లో రొమాంటిక్ గానూ నటించింది. ఆ షూట్ తర్వాత ఇద్దరి మధ్య రిలేషన్ ఉన్నట్లు సోషల్ మీడియాలో కథనాలు కూడా వచ్చాయి.

# క్యూట్ ఈషా
## సోషల్ మీడియా ఫాలోయింగ్



టాలీవుడ్‌లో ఉత్తరాది ముద్దుగుమ్మలు, మలయాళి కుట్టీలు రాజ్యం ఏళుతున్న సమయంలో తెలుగు అమ్మాయిలకు కనీసం అవకాశాలు దక్కడం లేదు. ఇలాంటి సమయంలో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ. వరంగల్‌లో పుట్టిన ఈమె వరంగల్‌లో పెరిగింది. ఎంబీఏ పట్టా పొందిన ఈషా సినిమాలపై ఆసక్తితో మోడలింగ్ చేసింది. దర్శకుడు మోహన కృష్ణ ఇంద్రగంటి సినిమా కోసం ఆడిషన్ ఇచ్చింది. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన ఈషా రెబ్బా అప్పటి నుంచి వరుసగా సినిమాలు చేస్తూనే వచ్చింది. హీరోయిన్ గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగాను సినిమాలు చేయడం ద్వారా ఈషా రెబ్బకి మంచి గుర్తింపు దక్కింది.2013లో అంతకు ముందు ఆ తర్వాత, 2015లో బందిపోటు, 2017 అమితుమి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సినిమాల్లోనూ హీరోయిన్‌గా నటించింది. స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు రానప్పటికీ చిన్న హీరోల సినిమాల్లో, చిన్న బడ్జెట్ సినిమాల్లో ఈమెకు హీరోయిన్‌గా అవకాశాలు దక్కాయి. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈషా రెబ్బ పేరు నార్త్ అమ్మాయి అనే ఫీల్‌ను కలిగిస్తుందని కొందరు అంటారు. అందుకే టాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది అనేది కొందరి మాట. ఆ విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.

# పవన్ క్రేజ్ ముందు
## పాన్ ఇండియా సినిమాలు జూజుబి!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు హరీష్ శంకర్ తో చేస్తున్న సాలిడ్ మాస్ చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్" కూడా ఒకటి. మరి పవన్ కళ్యాణ్ ఇచ్చిన కొన్ని రోజుల వ్యవధిలోనే సాలిడ్ కంటెంట్ ని మేకర్స్ చేసేసి ఆశ్చర్య పరిచారు. దీనితో ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాపై నిర్మాత రవి శంకర్ కామెంట్స్ మంచి వైరల్ గా మారాయి.కళ్యాణ్ గారి క్రేజ్ ముందు ఏ పాన్ ఇండియా సినిమా కూడా పనికిరాదు అన్నట్లుగా వ్యాఖ్యానించారు. నితిన్ రాబిన్ హుడ్ ప్రమోషన్స్ లో చేసిన లేటెస్ట్ కామెంట్స్ వైరల్ గా మారాయి. పవన్ డేట్స్ కోసం తాము ఎదురు చూస్తున్నాము అని వచ్చే ఏడాది ఎలాగైనా సినిమా రిలీజ్ చేస్తామని పవన్ ఫ్యాన్స్ కి క్రేజీ కిక్ ని వారు అందించారు. దీనితో ఈ సాలిడ్ స్టేట్మెంట్ మంచి వైరల్ గా చక్కర్లు కొడుతోంది.